తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
17- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



## ప్రజల వల్లే సీఎం అయ్యా

### ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి?

నిర్మల్, జనవరి 16 తరంగాలు: రాష్ట్రంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పాపం కారణంగానే ప్రాజెక్టులు పెండిం గ్‌లో ఉన్నాయని, వాటికి నిధులు ఇచ్చి ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. బాసరలోని ట్రిపుల్ ఐటీలో యూనివర్సిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తానని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే అదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తామని చెప్పారు. నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొన్కల్ గ్రామం వద్ద రూ. 529.20 కోట్లతో నిర్మించిన సదర్మట్ బరాజ్‌ని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించారు.అంతకుముందు భోరజ్ మండలం హత్తీఘాట్ గ్రామంలో పెన్ గంగా నది ఒడ్డున నిర్మించిన చనాకా –కొరాటా బరాజ్ పంప్ హౌస్‌ను ప్రారంభించారు. నిర్మల్

వివరాలు3లో..



## స్టార్టప్‌లతో ఉద్యోగాల సృష్టి

ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : దేశంలో స్టార్టప్‌లు భారీగా పెరుగుతుండటంతో ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. స్టార్టప్ ఇండియా 10వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్టార్టప్ ఇండియా పథకం దేశంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి, పెట్టుబడి ఆధారిత వృద్ధిని ప్రారంభించడానికి దోహదపడుతుందని చెప్పారు. స్టార్టప్‌లు యూనికార్న్‌లుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అవి తమ ఐపిఓలను ప్రారంభిస్తున్నాయని, మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. స్టార్టప్ ఇండియా ప్రారంభించిన తరువాత గత ఏడాది అత్యధికంగా

వివరాలు3లో..

### మా హయాంలోనే సదర్మట్ బరాజ్

## 90% పనులు పూర్తి

- చనాకా కొరాట ప్రాజెక్ట్‌కు 2023లోనే ట్రయల్ రన్
- వాటి ప్రారంభోత్సవం ఆనందాన్నిచ్చింది..
- బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్, జనవరి 16 తరంగాలు: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై, 95 శాతం పైగా పనులు పూర్తి చేసుకున్న రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇప్పుడు ప్రారంభం కావడం సం తోషదాయకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ట్విట్టర్ వేదికగా స్పం దించారు. 0.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన చనాకా కొరాట బరాజ్ బీఆర్ఎస్ హయాంలోనే 95 శాతం పనులు పూర్తయ్యి, సెప్టెంబర్ 2023లో ట్రయల్ రన్ కూడా అయ్యిందని గుర్తుచేశారు. దీనిలో భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్ కాంపొనెంట్‌తో కలిపి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని 89 గ్రా మాలకు చెందిన సుమారు 51,000 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు.2016లో మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకుని మొదలుపెట్టిన ప్రాజెక్ట్ ఇది అని వెల్లడించారు. సదర్మట్ బరాజ్ నీటి నిల్వ సా మర్థ్యం 1.58 టీఎంసీలు కాగా కేసీఆర్ హయాంలోనే 90 శాతం ప్రాజెక్టు పూర్తయ్యిందని, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని 18,000 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ దశాబ్ది (2014--2023) నెర్రెలు బారిన ఈ నేలను దేశానికి ధాన్యాగారంగా మార్చిందని స్పష్టం చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న రాహుల్, రేవంతపార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా వెనకేసుకుని వస్తున్న రాహుల్–రేవం త్ రాజ్యాంగాన్ని పరిహాసం చేస్తూ అడుగడుగునా తూట్లు పొడుస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పోచారం

వివరాలు2లో..

### చివరి దశకు భారత -ఇయు వాణిజ్య ఒప్పందం



2లో..

### భూభారతి స్కామ్‌లో 15 మంది అరెస్ట్

పరారీలో మరో 9 మంది

మొబైల్ అప్లికేషన్ ద్వారా చలాన్ రుసుము తగ్గింపు

మధ్యవర్తులకు 10 నుంచి 30% వరకు కమీషన్

63.19 లక్షల నగదు.. కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, 2 ల్యాప్‌టాప్‌లు, 5 కంప్యూటర్లు, 17 సెల్‌ఫోన్లు స్వాధీనం

వివరాలు వెల్లడించిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



2లో..

### 'మహాయుతి'

## అఖండ విజయం

- ముంబైలోని మొత్తం 227 డివిజన్లలో 118 స్థానాలు కైవసం
- పెద్దగా ప్రభావం చూపని థాక్రే సోదరులు
- మహారాష్ట్రలోని ఇతర బల్దియాల్లోనూ బీజేపీదే హవా లాతూరులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



ముంబై, జనవరి 16: తరంగాలు: బృహన్ ముంబై మున్సిపల్ కా ర్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో బీజేపీ, –శివసేన నేతృత్వం లోని 'మహాయుతి' కూటమి అఖండ విజయం సాధించింది. ఆసియాలోనే అత్యంత సం పన్నమైన ముంబై నగర మేయర్ పీఠాన్ని దక్కించుకున్నది. తద్వారా మూడు

వివరాలు2లో..

## తిరుపతిలో 'ఎపి ఫస్ట్' రీసెర్చ్ సెంటర్

ఐఐటి, ఐఐఎస్ఇఆర్ సంయుక్త నిర్వహణ-సలహాదారుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి తరంగాలు: రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఎపి ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ -- (ఎపి ఎఫ్ఐఆర్ఎస్‌టి) పేరుతో ఈ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో

వివరాలు2లో..

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల

## కేసు ఇది చివరి అవకాశం

ఇప్పటికే చాలా సమయం ఇచ్చాం
అసెంబ్లీ స్పీకర్‌పై సుప్రీం కోర్టు సీరియస్
ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై రెండు వారాల గడువు
అప్పటికీ నిర్ణయం తీసుకోకపోతే మేమే నిర్ణయం తీసుకుంటాం!



న్యూఢిల్లీ, తరంగాలు: తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, వారి అనర్హత కేసుపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఎమ్మెల్యేల ఫి రాయింపు కేసులో స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు వా రాల్లోగా తేల్చకపోతే తామే నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది. ఏడుగురు ఎమ్మెల్యేల పిటిషన్లపై చర్యలు తీసుకున్నా, మిగతా వారిపై ఇంకా నిర్ణయం రాకపోవడంతో కోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ఇది చివరి

వివరాలు2లో..




## చివరి దశకు భారత -ఇయు వాణిజ్య ఒప్పందం

బ్యాంకాక్: థయ్‌లాండ్‌లోని ఈశాన్య ప్రాంతంలో బుధవారం ఒక నిర్మాణ క్రేన్ రైలు బోగీలపై పడటంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో కనీసం 22 మంది మరణించగా, సుమారు 80 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం బ్యాంకాక్‌కు ఈశాన్యంగా 230 కిలోమీటర్ల (143 మైళ్లు) దూరంలో ఉన్న నఖోన్ రాట్చసిమా ప్రావిన్స్‌లోని సిఖియో జిల్లాలో, రాజధాని నుండి ఉబోన్ రాట్చథని ప్రావిన్స్‌కు వెళ్తున్న ఒక రైలులో ఈ ప్రమాదం జరిగింది. శిథిలాలలో ఇంకా వెలికితీయాల్సిన మరిన్ని మృతదేహాలు ఉన్నాయని స్థానిక పోలీసులు తెలిపారు. "పంతొమ్మిది మృతదేహాలను వెలికితీశారు, కానీ క్రేన్ కదలడం ప్రారంభించినందున, రైలు బోగీలలోపల ఉన్న మరికొన్ని మృతదేహాలను ఇంకా బయటకు తీయలేకపోయాము. ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున బృందం వెనక్కి తగ్గింది," అని పోలీస్ కల్నల్ థచ్‌పోన్ చిన్నావాంగ్ ఫోన్‌లో తెలిపారు. రవాణా శాఖ మంత్రి ఫిఫాట్ రత్చకిత్‌ప్రాకర్న్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రైలులో 195 మంది ప్రయాణికులు ఉన్నారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని తాను ఆదేశించినట్లు తెలిపారు. క్రేన్ ఢీకొన్న మూడు బోగీలలో రెండింటిలో ఉన్నవారే మరణించారని ఆయన చెప్పారు. ఆ క్రేన్ ఒక హై-స్పీడ్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తుండగా కూలిపోయి, అటుగా వెళు న్న రైలును ఢీకొట్టింది. దీనివల్ల రైలు పట్టాలు తప్పి, కొద్దిసేపు మంటలు చెలరేగాయి. మంత్రిత్వ శాఖ షేర్ చేసిన చిత్రాలలో పొదలు పక్కన బోల్తా పడిన క్యారేజీలు, పొగలు ఎగసిపడుతుండగా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నట్లు చూపించాయి. థయ్‌లాండ్‌లో నిర్మాణంలో ఉన్న అనేక ప్రాజెక్టులలో ఒకటైన ఈ ఎత్తైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని, ఇప్పటికే ఉన్న రైలు మార్గంపై నిర్మిస్తున్నారు.

# భూభారతి స్కామ్‌లో 15 మంది అరెస్ట్

మహబూబాబాద్, జనవరి 16 (విజయక్రాంతి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్ల కుంభకోణం కేసులో మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు శుక్రవారం అరె స్టు చేశారు. మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారు. ముఠా సభ్యుల నుంచి 63.19 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ.లక్ష, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారుయాదాద్రి-భువనగిరి, జనగామ జిల్లాలకు చెందిన వసునూరి బసవరాజు, జెల్లా పాండు, మహేశ్వరం గణేష్‌కుమార్, ఈగజులపాటి శ్రీనాథ్, యెనగంధుల వెంకటేష్, కోదురి శ్రావణ్, కొలిపాక సతీష్ కుమార్, తదూరి రంజిత్ కుమార్, దుంపల కిషన్‌రెడ్డి, దశరథ మేఘావత్, నారా ఖాను ప్రసాద్, గొపగాను శ్రీనాథ్, ఒగ్గు కర్నాకర్, కమల్ల శివకుమార్, అలేటి నాగరాజును అరెస్ట్‌చేసినట్లు వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్ల కుంభకోణం కేసులో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు సులభంగా డబ్బు సంపాదించడాని కి అలవాటు పడ్డారు.జనగామ, యాదాద్రి జిల్లా ల్లో మీ సేవ, ఆన్‌లైన్ సర్వీసులు, మధ్యవర్తులతో భారీ కమీషన్ ఇస్తానని ఒప్పందం చేసుకుని ముఠాగా ఏర్పడ్డారు. వీరి ద్వారా ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తెప్పించుకుని, తమ వద్దే వెబ్‌సైట్‌లో నమోదు చేసేవారు' అని సీపీ సన్ ప్రీత్‌సిం గ్ వివరించారు. ఇందుకు వీరు మిగితా వారికి 10 నుంచి 30శాతం వరకు కమీషన్ చెల్లించేవారు. ఈ కేసులో 1,080 పత్రాలకు సంబంధించిన లావాదేవీల్లో నిందితులు మోసాలకు పాల్ప డ్డారుఈ కుం భకోణం పై 22 కేసులు.. ఇందులో జనగామలో 7, యాదా ద్రి జిల్లాలో 15 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి, జనగామ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణరెడ్డి, రఘునాథపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో ఇతర ఎస్ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారుఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి.ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్ల ద్వారా 3.90కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన కేసులో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆన్‌లైన్ సర్వీస్ నిర్వహించేవారు. నిందితుల్లో ఒకడైన గణేష్‌కుమార్ తనకు తాను ఆన్‌లైన్ సెంటర్లతో పరిచయం చేసుకున్నాడు. చెల్లించాల్సిన మొత్తాన్ని ఎన్ఆర్ఐ ఖాతా ద్వారా పే చేస్తానని చెప్పి, రైతుల నుంచి మొత్తం డబ్బులను తమ ముఠాలోని మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించేవారు. తర్వాత ఆన్‌లైన్ సర్వీస్ వ్యక్తులకు, మధ్యవర్తులకు కమీషన్ చొప్పున డబ్బు అందజేస్తూ వచ్చిన చలాన్లను బసవరాజు ధరణి, భూభారతి వెబ్‌సైట్లో 'ఇన్‌స్పెక్ట ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చలాన్ రుసుం తగ్గించేవాడు. అనంతరం అట్టి చలాన్‌ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు. ఇదే క్రమంలో నిందితులు మొబైల్ అప్లికేషను ఉపయోగించి, ప్రభుత్వానికి చెల్లించిన రుసుంకు సంబంధించి వెబ్‌సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసేవారు. అనంతరం మార్పు చేసిన రుసుంను మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి, నకిలీ చలాన్లను స్థానిక ఎంఆర్ఓ/రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసాలకు పాల్పడేవారు.

## తిరుపతిలో 'ఎపి ఫస్ట్' లీసెర్చ్ సెంటర్

మొదటి పేజి తరువాయి

ఏరో స్పేస్, డిఫెన్స్, ఐటి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో ముఖ్యమంత్రి శుక్రవారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నా యని, ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐ, సెబర్ సెక్యూర్టీ, సెమీ కండక్టర్ల డివైసెస్, సెన్సార్లు, క్వాంటం టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్‌లో కీలకం కానున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి అనుగుణంగా విధానాలను రూపొందిస్తోందన్నారు. పరిశ్రమలకు నైపుణ్యమున్న యువతను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ మేరకు భవిష్యత్‌లో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తిరుపతిలో ఏర్పాటు చేయబోతున్న ఎపి ఫస్ట్ రీసెర్చ్ సెంటర్ ఈ అవసరాలను తీర్చేలా పని చేయాలన్నారు. ఐఐటి, ఐఐఎస్ఇఆర్ జాతీయ విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇది ఏర్పాటు కాబోతుందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచన నిరంతరం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, యువతకు చక్కటి ఉపాధి కల్పిండంపైనే ఉంటుం దన్నారు. దీనిలో భాగమే ఎపి ఫస్ట్ అని చెప్పారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, వివిధ రంగాల్లోని ప్రముఖ స్థానంలో ఉన్న సంస్థలతో ఎపి ఫస్ట్ సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, వాటిని అందిపుచ్చు కోవాలన్నారు. దీంతో యువతలో అందుబాటులోకి వస్తున్న సాంకేతిక, డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు..వ్యవసాయం, మెడికల్ ఎమర్జెన్సీ వంటి వాటిలో డ్రోన్ల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టాక్సీ, డ్రోన్ అంబులెన్స్ వంటి అంశాల్లో లోతుగా అధ్యనం చేయలని ఆదేశించారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థ తరహాలో డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చేమోననేది పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏరో స్పేస్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, ఐటి-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారు అమిత్‌దుగర్, తిరుపతి ఐఐటి డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ, ప్రొఫెసర్ సెంథిల్ కుమార్, డిఎంటిఐ డైరెక్టర్ కల్నల్ పిఎస్ రెడ్డి సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'మహాయుతి' అఖండ విజయం

మొదటి పేజి తరువాయి

దశాబ్దాలపాటు ముంబై నగరంపై కొనసాగిన థాక్రే కుటుం బ ఆధిపత్యానికి తెరదించింది. నగర పరిధిలో మొత్తం 227 వార్డులు ఉండగా, సుమారు 1,700 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 227 స్థానాల్లో బీజేపీ ఏకంగా 90 స్థానాలు, శివసేన 28 స్థానాల్లో విజయ బావుటా ఎగురవేశాయి. రెండు పార్టీల బలం కలిపి మ్యాజిక్ ఫిగర్ 114ను దాటి 118 సాధించడంతో 'మహాయుతి' మేయర్ పీఠం దక్కించుకోవడం లాంఛనమే. మరోవైపు ఉద్ధవ్ థాక్రే నేతత్వంలోని శివసేన (యూబీటీ) 75 స్థానాలకు పరిమిత మైంది. అలాగే కాంగ్రెస్ పార్టీ కేవలం 23 స్థానాలకు పరిమితమైంది. అలాగే మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) 8 స్థానాలతో సరిపెట్టుకున్నది. తాజా మున్సిపల్ ఎన్నికలతో ముంబైపై మూడు దశా బ్దాలుగా ఉన్న థాకరే కుటుంబ ఆధిపత్యానికి తెరబడింది. థాక్రే సోదరులైన శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) రాజ్ థాక్రే సోదరులు చేతులు కలిపినప్పటికీ పెద్దగా ఫలితం లేకపోయింది. అలాగే అజిత్ పవార్ నేతత్వంలోని ఎన్సీపీ కేవలం 3 స్థానాలను మాత్రమే దక్కించుకుంది. శరద్ పవార్ నేతత్వంలోని ఎన్సీపీ (సీపీ) కనీసం ఖాతా అయిన తెరవలేకపోవడం గమనార్హముంబై మేయర్ పీఠంపై చర్చబీజేపీ నాయకత్వం ఈసారి ముంబై మేయర్ పీఠంపై కన్నేసింది. పార్టీ ఇప్పటికే ఒక 'మరాఠీ నేత'ను మేయర్ చేస్తామని హామీ ఇచ్చి ఉంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చినందున ఆ పార్టీ అభ్యర్థికే మేయర్ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు మహాయుతి భాగస్వామి అయిన షిండే వర్గం కూడా మేయర్ పదవి ప్రతిష్ఠాత్మకమని భావిస్తున్నది. ఈ అంశంపై త్వరలోనే రెండు పార్టీల అగ్రనేతలు భేటీ అయి నిర్ణయం తీసుకుంటారు. ఈ నేపథ్యంలో మేయర్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశం ఇప్పుడు చర్చకు వచ్చింది.ఆసియాలోనే అతిపెద్ద స్లమ్ అయిన ధారావిలో కాంగ్రెస్ అభ్యర్థి ఆశా దీపక్ కాలే ఘనవిజయం సాధించారు. తన సమీప శివసేన అభ్యర్థి వైశాలి షెవాలేపై 1,450 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అలాగే సెంట్రల్ ముంబైలోని కుర్లా వెస్ట్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి అషఫ్ అజ్మీ విజయం సాధించారు. నాగ్‌పూర్‌లోనూ బీజేపీ హవా

ాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ (మొత్తం స్థానాలు: 151) నాగ్‌పూర్‌లో భారతీయ జనతా పార్టీ తన హవాను కొనసాగించింది. మొత్తం 151 స్థానాలకు గానూ బీజేపీ ఒంటరిగానే 101 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ 38 స్థానాలకు పరిమితమైంది. ఇతర పార్టీలు, స్వతంత్రులు కలిపి 12 స్థానాల్లో గెలుపొందారు. ఇక్కడ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు అధికారికంగా వెల్లడయ్యాయి. పుణెలో బీజేపీ హ.ఎపుణె మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించింది. నగరంలో మొత్తం 174 స్థానాలు ఉండగా, వాటిలో బీజేపీ 82 స్థానాల్లో సొంతంగా గెలిచింది. అలాగే ఎన్సీపీ (శరద్ పవార్) పార్టీ 35 స్థానాలు, కాంగ్రెస్ 28 స్థానాల్లో విజయం సాధించాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 22 స్థానాలను దక్కించుకోగా, ఇతరులు 7 చోట్ల గెలిచారు. బీజేపీ ఇక్కడ తన మిత్రపక్షాల మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకోనుందిపింప్రి చించ్వాడ్ బీజేపీదే..పింప్రి -చించ్వాడ్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. మొత్తం 128 స్థానాల్లో బీజేపీ 84 సీట్లు గెలుచుకుంది. ఎన్సీపీ (శరద్ పవార్) 37 స్థానాలకు పరిమితమైంది. శివసేన 6 చోట్ల గెలిచింది. ఇక్కడ కాంగ్రెస్, ఎంఎన్ఎస్ పార్టీలు కనీసం ఖాతా తెరవలేకపోయాయి. మరోవైపు ఒక్క స్వతంత్ర అభ్యర్థి మాత్రమే ఎన్నికల్లో విజయం సాధించారసోలాపూర్‌లో బీజేపీ ఘన విజయసోలాపూర్ మున్సిపాలిటీ కూడా బీజేపీ సత్తా చాటింది. ఆ పార్టీ మొత్తం 102 స్థానాల్లో 48 స్థానాల్లో విజయం సాధించింది. శివసేన 12 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ పార్టీ 22 స్థానాలను సాధించి గట్టి పోటీ ఇచ్చింది. ఎన్సీపీ, ఎంఐఎం పార్టీలు మిగిలిన స్థానాలను పంచుకున్నాయినాసిక్ 'మహాయుతి'దేనాసిక్ మున్సిపల్ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. బీజేపీ 70 స్థానాలు, శివసేన (షిండే) 38 స్థానాల్లో విజయం సాధించాయి. శివసేన యూబీటీ కేవలం 13 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ 4 చోట్ల గెలుపొందగా, ఇతరులు 1 స్థానాన్ని గెలుచుకున్నారు.ాతూరు కాంగ్రెస్ హస్తగతలాతూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. మున్సిపాలిటీలో మొత్తం 70 స్థానాలు ఉండగా, కాంగ్రెస్ పార్టీ 43 స్థానాలను కైవసం చేసుకుంది. తద్వారా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నది. ఇక్కడ బీజేపీ 22 స్థానాలకే పరిమితమైంది. గత మున్సిపల్ ఎన్నికల్లో అధికారంలో ఉన్న బీజేపీ ఈసారి ప్రతిపక్షానికే పరిమితమైంది'దురంధర్ణ ఫడ్నవీసమహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అఖండ విజయం వెనుక ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కృషి ఎంతో ఉంది. ఆయన వ్యూహాలు, ఎత్తుగడలు పార్టీ విజయానికి కారణాభూతమయ్యాయి. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)లో మూడు దశా బ్దాలుగా పాతుకుపోయిన థాక్రే కుటుంబ ఆధిపత్యానికి తెరపడేలా చేశాయి. అలాగే నాగ్‌పూర్, పుణె, పింప్రి- చించ్వాడ్ వంటి నగరాల్లోనూ బీజేపీ తిరుగులేని విజయా న్ని నమోదు చేసింది. అందుకే.. ఫడ్నవీస్‌ను బీజేపీ నేతలు 'రాజకీయ దురంధర్ణ అని కొనియా డుతున్నాయి. 'మహాయుతి' బలం రెట్టింపుముంబై మున్సిపల్ ఎన్నికల విజయం రాజకీయాల్లో మహాయుతి కూటమి బలం మరింత పెరిగిందనడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. మహాయుతి బలం ఇప్పుడు రెట్టింపయింది. ప్రభుత్వం మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులే మమ్మల్ని గెలిపించాయి. మేయర్ అభ్యర్థి మహాయుతి కూటమి నుంచే ఉంటారు. నగరంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తాం.

## మా హయాంలోనే సదర్మట్ బరాజ్ 90% పనులు పూర్తి

మొదటి పేజి తరువాయి

శ్రీనివాస్‌రెడ్డిపై వేటు వేయాల్సిన స్పీకర్ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లతో భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ పార్టీ, తన దిగజారుడుతనాన్ని మరోసారి చాటిచెప్పిందని విమర్శిం చారు. గురువారం ట్విట్టర్ వేదికగా కేటీఆర్ స్పందించారు. గతంలోనూ ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడకుండా అడ్డు పడిన అప్రజాస్వామిక శక్తులే ప్రస్తుతం కూడా రాజ్యాంగ విలువలకు నిలువునా పాతరేశాయని మండిపడ్డారు.పార్టీ మారినట్టు కళ్లముందు కోటి సాక్ష్యాలు కనిపిస్తు న్నా, ఆధారాలు లేవనడం పవిత్రమైన శాసనసభను కూడా అవమానించడమేనని, కాం గ్రెస్ పార్టీకి రాజ్యాం గంపైనే కాదు, చివరికి అత్యున్నత న్యాయస్థానాలపైనా కూడా గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాం గ్రెస్‌కు ప్రజలు కర్రుగాల్చి వాత పెట్టడంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలకు వెళ్లేందుకు అధికార పార్టీ వణికిపోతోందని ఈ తీర్పు తేటతెల్లం చేస్తోందన్నారు. గోడ దూకిన ఎమ్మెల్యేలను కాపా డేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నిసార్లు విఫలయత్నం చేసినా ప్రయోజనం లేదని తెలిపా

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు ఇది చివరి అవకాశం

మొదటి పేజి తరువాయి

అవకాశమని స్పష్టంచేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు అడ్వొ కేట్ అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు.ఇప్పటివరకు ఏడుగురు ఎమ్మెల్యేలపై విచారణ జరిపి.. తీర్పు వెలువరించార ని పేర్కొ న్నారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో స్పీకర్ విఫలమయ్యారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరా యింపుల వ్యవహారంలో ఇప్పటివరకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో సుప్రీం కోర్టు ధర్మాసనం సీరియస్ అయింది. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని ఇది చివరి అవకాశం అని అల్టిమేటం జారీచేసింది.ఇకపైన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ఈ వ్యవహారంలో నిర్ణయం తీసుకోకపోతే తీవ్రంగా వ్యవహరించాల్సి వస్తుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం, మరో ముగ్గురు ఎమ్మెల్యేల పైన ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంపైన ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇదిలాఉంటే, వింటర్ వెకేషన్ తర్వాత తొలిసారిగా ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. వారిపైన దాఖలు చేసిన అనర్హత పిటిషన్లు కొట్టివేశారు. ఈ నెల 15న పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య ఫిరాయింపులపైన ఇచ్చిన అనర్హత పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు. వారు పార్టీ మారినట్టు ఎటువంటి ఆధారాలు లేవని, ఆ ఇద్దరు ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ఆయన స్పష్టంచేశారు. ఈ కేసును గత ఏడాది నవంబర్‌లో విచారణ మొదలుపెట్టిన సుప్రీం ధర్మాసనం, స్పీకర్ దీనిపైన నిర్ణయం తీసుకోవడానికి నాలుగు వారాల గడువును ఇచ్చిందిఅయితే స్పీకర్ తరపు న్యాయవాది తాజాగా.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేల విచారణ పూర్తి చేసేందుకు 4 వారాల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్ రెండు వారాల్లోగా ఒక అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశిం చింది. అందులో పెండింగ్ ఉన్న కేసుల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, పురోగతిని వివరించాలని సూచించింది. రెండు వారాల తర్వాత తదుపరి విచారణ జరగనుంది. మిగిలిన కేసుల్లో స్పష్టమైన పురోగతి కనిపిస్తే, అదనపు సమయం గురించి తర్వాత ఆలోచిస్తామని సుప్రీంకోర్టు బదులిచ్చింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల్లో.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్‌పై వచ్చిన అనర్హత పిటిషన్లపై ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఇతర కేసుల్లో, పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేకపోవడంతో స్పీకర్ వారి పిటిషన్లను కొట్టివేశారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలలోని లోపాలను ఈ దశలో తాము పరిశీలించలేమని కోర్టు స్పష్టంచేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే, ప్రత్యేక న్యాయ ప్రక్రియల ద్వారా లేవనెత్తాలని సూచించింఫోన్ ట్యాపింగ్ కేసు ప్రభాకర్‌రావుకు ఊర తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యా పింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయ వాదులపై ప్రశ్నల వర్షం కురిపించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు తన ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగించింది. రీసెట్ చేసిన తర్వాత డేటా డిలీట్ చేశారని తేలితే కేసు డిస్మిస్ చేస్తామని జస్టిస్ మహదేవన్ హెచ్చరించారు. ఈ కేసులో తదుపరి విచారణను మార్చి 10కి వాయిదావేసింఈ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూత్రా వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని, ఆయన్ను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలన్నారు. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతి ఇచ్చామని గుర్తు చేసిన ధర్మాసనం.. ఇంకెంతకా లం విచారణ కొనసాగిస్తారు? ఈ కేసులో ఇంకా ఏం మిగిలింది? అంటూ దర్యాప్తు సంస్థను ప్రశ్నించింది. ప్రభాకర్‌రావు ఇంటరాగేషన్‌ను పూర్తిచేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. మీ పర్పస్ పూర్తయిందా? లేదా? మళ్లీ ఆయన్ని జైల్లో పెట్టాలనుకుంటున్నారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీసింముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రాన ప్ర భాకర్‌రావును పిలవకుండా ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అవసరమైతే మళ్లీ పిలిచి విచారణ చేయవచ్చనని పేర్కొంది. కేసు దర్యాప్తును దృష్టిలో ఉంచుకొని ఆర్టికల్ 142 కింద మధ్యంతర ఉత్తర్వు లు జారీ చేసినట్లు ధర్మాసనం వెల్లడించింది. తదుపరి విచారణ వరకు ప్రభాకర్‌రా వు టకు ఇచ్చిన మధ్యంతర రక్షణను పొడిగిస్తున్నట్లు తెలిపింది. అయితే, తెలంగాణ ప్ర భుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. ప్రభాకర్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా, లేదా అనేదే ప్రధాన ప్రశ్నగా పేర్కొన్నారు. అలాగే, కస్టడీలో ఉన్న వ్యక్తికి ముందస్తు బెయిల్ ఎలా ఇస్తారని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారుఆయనకు ముందస్తు బెయిలు ఇస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని పేర్కొన్నారు. క స్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయని లూథ్రా తెలిపారు. 'ఐ ఫోన్, ఐక్లౌడ్ పాస్వర్డ్ ఇవ్వడం లేదు. ప్రభు త్వం మారగానే హార్డ్ డిస్క్‌లో డేటా ధ్వంసంచేశారు. కొత్తగా 50 హార్డ్ డిస్కులు అక్కడ పెట్టారు. రాజకీయనేతలు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్లు టాప్ చేశారు.

# ప్రజల వల్లే సీఎం అయ్యా

మొదటి పేజీ తరువాయి

పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో.. 326 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. రామాయణంలో మారీచుడు, సుబాహువు అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారని, యజ్ఞయాగాలు భంగం చేసేందుకు వారి గురువుగారి ఆదేశం మేరకు ప్రజలను పీడించేవారని, అలాగే.. ఫాంహౌస్‌లో వున్న కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీశ్‌రావు అసెంబ్లీకి వస్తున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.2016లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టును ప్రారంభించగా 10 ఏళ్ల తర్వాత, పెండింగ్ పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా గోదావరి జలాలపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణా గోదావరి జలాలను ప్రతి ఎకరానికి మళ్ళించే విధంగా ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించేందుకు తుమ్మిడిహట్టి వద్ద స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన ప్రాజెక్టు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టులు నిర్మించడంతో ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారురాష్ట్రనికి కేటాయించిన గోదావరి, కృష్ణా బేసిన్లలో ఒక్క చుక్క వదులుకోబోమని స్పష్టంచేశారు . తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మించి 1,50,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందన్నారు. వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలిపారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని తెలిపారు. 27, 28 కాళేశ్వరం ప్యాకేజీ పెండింగ్ పనులు పూర్తిచేస్తామని ప్రకటించారు. గత పాలకులు ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు అన్యాయం చేయడం వల్లనే వారు ఓడిపోయారని సీఎం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు, రైతులకు సేవకులుగా పనిచేస్తామని ప్రకటించారు.2034 వరకు రాష్ట్రంలో తామే అధికారులు ఉంటామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నీళ్లతో పాటు నిధులు, పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టిపెట్టామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తాను దేశ ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పదేపదే కలుస్తున్నానని, అందులో స్వార్థం ఏంలేదని తేల్చిచెప్పారు గత పాలకులు కేంద్రంతో సక్యత లేకపోవడం వల్ల తెలంగాణకు అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. 30 వేల కోట్లతో హైదరాబాదులో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని దీన్ని కొందరు రియల్ స్టేట్ బ్రోకర్‌గా ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణకు చెందిన నాలుగు కోట్ల ప్రజలు తనను ఆశీర్వదించి, చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని.. వారికి సేవచేయడం తన ప్రథమ కర్తవ్యం అని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్రానికి 8 లక్షల కోట్ల అప్పులు ఉన్నా తిప్పలు పడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరుచేశామని, ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. పేదవారికి రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 200 లోపు యూనిట్ల వారికి ఉచిత కరెంటు, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం, 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు వ్యాపార రంగంలో ప్రోత్సహించేందుకు మహిళా శక్తి క్యాంటీన్ అందించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వం దేనిని గుర్తుచేశారు. ౦ండు ప్రాజెక్టులకు కాంగ్రెస్ నేతల పేరునిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలోని చనాక కొరట, సదర్‌మట్ బరాజ్‌లు ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు ప్రాజెక్టులకు కొత్త పేర్లు ప్రకటించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లోని ప్రజలకు విశిష్ట సేవలు అందించిన సీనియర్ కాంగ్రెస్ నేతలు స్వర్గీయ పీసీసీ అధ్యక్షులు పీ నర్సారెడ్డి పేరుమీద సదర్ మట్‌కు పేరు పెట్టనునట్టు ప్రకటించారు. అదిలాబాద్ జిల్లా చెం దిన స్వర్గీయ మాజీ మంత్రి సీహెచ్ రామచంద్ర రెడ్డి పేరును చెనాక కొరట ప్రాజెక్టుకు పెడుతున్నట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి వెంటనే అక్కడే ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావును జీవో జారీచేయాలని కాంగ్రెస్ నేతలు, ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు తుమ్మిడిహట్టి పనులు త్వరలో ప్రారంభిస్తాఉమ్మడి జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరందిసాపెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఉమ్మడి జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే తుమ్మిడి హట్టి ప్రా జెక్టు పనులకు త్వరలో శ్రీకారం చుడతామని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉద్ఘాటించారు. అలా గే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటాను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోబోమని పేర్కొ న్నారు. నీటి కేటాయింపుల్లో ఎక్కడ అన్యాయం జరిగినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వం అనుసరించిన అనుచిత విధా నాల కారణంగానే ఇప్పుడు తెలుగు రా ష్ట్రాల మధ్య నీటి తగవులు వచ్చాయని అభిప్రాయపడ్డారు.కానీ, తమ ప్రభుత్వం జలాల విషయంలో వెనక్కి తగ్గదని తేల్చిచెప్పారు. రాష్ట్ర వాటా సాధన కోసం తాము సుప్రీం కోర్టును సైతం ఆశ్రయిస్తున్నామని గుర్తుచేశారు. ఏపీలోని పోలవరం, నల్లమల ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు కేటీఆర్ అవాకులు చెవాకులు పేలితే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. గత ప్రభుత్వం నిర్మించిన కొత్త ప్రాజెక్టుల్లో నాణ్యతాలోపం కారణంగా ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆక్షేపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించేందుకు ఉమ్మడి పాలనలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తుమ్మడిహట్టి ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారన్నారు. కానీ, తెలంగాణ వచ్చిన తర్వా త ఆ డిజైన్లను పక్కనపడేసి బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల పేరుతో అక్రమాలకు తెరతీసిందని మండిపడ్డారు.వేల కోట్ల అప్పులు తెచ్చి, ప్రాజెక్ట్ నిర్మించి కనీసం ఎకరాకైనా నీరు ఇవ్వలేకపోయిందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ఆర్థిక సంక్షోభంలోనూ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నదన్నారు. పదేళ్ల కిం దట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సదర్ మట్ చనాక కోరాట ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని, కానీ.. కాంగ్రె స్ ప్రభుత్వం వ చ్చిన తర్వాతే రైతులకు పరిహారం చెల్లింపులు జరిగాయని గుర్తుచేశారు. పెండింగ్ పనులను సైతం పూర్తి చేసి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేశామని తెలిపారు. భారత్‌లో అత్యధిక వరి పండించే రాష్ట్రం తెలంగాణేనని కొనియాడారురాష్ట్రంలోని పేద ప్రజలకు గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలించి కూడా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి నెలనెలా ప్రతి కుటుంబానికి రేషన్ అందజేస్తున్నామన్నారు. ఆ ప్రాంత జిల్లాల కు నాటి ప్రజా ప్రతినిధులు రామచంద్రారెడ్డి, నర్సారెడ్డి పేర్లు పెట్టేందుకు సీఎంని ఒప్పిస్తానన్నారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేసి అదిలాబాద్ అభివృద్ధికి బాటలు వేస్తామని హామీ ఇచ్చా రు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, వేడుమ బొజ్జు పటేల్, రామారావు పటేల్, మాజీ మం త్రులు వేణుగోపాలాచారి, ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడలను ప్రోత్సహించాలి.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్



నర్సింహులపేట,జనవరి 16 తరంగాలు

నర్సింహులపేట మండలం, బక్కతండా గ్రామ పంచాయతీ పరిధిలో లక్ష్మా తండాలో శుక్రవారం గ్రామ, మండల స్థాయి కబడ్డీ క్రీడలను మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించడం అనేది కేవలం పోటీ మాత్రమే కాకుండా– క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సమూహ ఐక్యతను పెంపొందిస్తూ మన మూలాలపై గర్వాన్ని కలిగించే శక్తివంతమైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్,సురేష్ వార్డు సభ్యులు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు దేవేందర్,కిషన్, సురేష్ యూత్ సభ్యులు శంకర్, వీరన్న మోహన్ తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసిన బండి సుధాకర్ గౌడ్



ఐనవోలు, జనవరి 16,తరంగాలు :మృతుని కుటుంబాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మేకల గట్టయ్య ఇటీవల మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మరియు స్పోక్ పర్సన్ బండి సుధాకర్ గౌడ్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారఈ కార్యక్రమంలో పంతిని మాజీ ఉపసర్పంచ్ బండి మహేందర్ గౌడ్, మండల నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి రమేష్, కంకర శ్రీనివాస్, దంసాని ఎల్ల కుమారి, బరిగల స్వామి, 11వ వార్డు నెంబరు చిర్ర శ్రీధర్, మేకల సుధాకర్,మేకల రాకేష్, జన్ను అఖిల్, ఇజ్జగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లి గ్రామంలో చరిత్ర సృష్టించిన

## ఈగల్ టీమ్ 15000 రూపాయలు విరాళం

చెన్నారావుపేట జనవరి 16 తరంగాలు

చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మానవత్వం చాటిన ఈగల్ టీమ్ సభ్యులు ఉప్పరపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలలో విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచి మొదటి బహుమతి15000 రూపాయలు మొత్తం జిల్లా పరిషత్ హై స్కూల్ కి బ్యాండ్ సెట్టు కోసం విరాళంగా యువకులు అందజేయడానికి ముందుకు వచ్చిన ఈగల్ టీం సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు మీరు ఇలాగే మరిన్ని విజయాలతో ఉప్పరపల్లి గ్రామ పేరు ప్రతిష్టలను నిలబెట్టాలని ఆశిస్తున్నాం గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ సభ్యులు. తాటికొండ రాకేష్, గోనె యశ్వంత్, రెండేడ్ల భరత్, రెండేడ్ల. శరత్, సంగెం శరత్, సంగెం భరత్, సమ్మెట హరీష్, చింతకింది అఖిల్, చింతకింది తరుణ్, కొంరెడ్డి రీజన్, పెరుమాండ్ల సన్ని రెడ్డి, కొండారెడ్డి రాజిరెడ్డి, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## స్టార్టప్‌లతో ఉద్యోగాల సృష్టి

మొదటి పేజీ తరువాయి

44 వేల కొత్త స్టార్టప్‌లు నమోదయ్యాయని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ దేశంగా భారత్ స్థానాన్ని సంపాదించుకుందని ప్రధానమంత్రి చెప్పారు. పదేళ్లలో 500 నుంచి రెండు లక్షలకు స్టార్టప్‌లు పెరిగాయని, నాలుగు యూనికార్న్‌ల నుంచి 125 యాక్టివ్ యూనికార్న్‌లు పెరిగాయని చెప్పారు. భారతీయ యువత నిజమైన సమస్యలపై దృష్టిపెట్టి, వాటిని అధిగమిస్తోందని అన్నారు. 'నెలవారీ జీతాన్ని మించి ఆలోచించేవారిని గౌరవిస్తున్నాం. రిస్క్ తీసుకునే ఆలోచనలు ఇప్పుడు ఫ్యాషన్‌గా మారుతున్నాయి' అని మోడీ తెలిపారు. అనంతరం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ 2025లో రూ.10 వేల కోట్లతో ఆమోదించిన కార్పస్ ఫండ్ కృత్రిమ మేథస్సు, క్వాంటం టెక్నాలజీలు, రక్షణ, అంతరిక్షం వంటి రంగాల్లో ఆవిష్కరణలపై దృష్టిపెట్టిందన్నారు. ఇలాంటి రంగాల్లో స్టార్టప్‌లు విజయవంతం కావడానికి చాలా సమయం పడుతోందని, మరింతగా పెట్టుబడులను అందుబాటులో ఉంచాల్సి వస్తోందని అన్నారు.

70%గృహజ్యోతి లబ్ధిదారులకు

## సంక్రాంత్రి శుభాకాంక్షల పత్రాలు అందజేత

స్టేషన్ ఘనపూర్ ఎన్పిడిసిఎల్ (డిఈ) బి.సారయ్య

జఫర్గడ్ జనవరి 16,(తరంగాలు):

స్టేషన్ ఘనపూర్ శుక్రవారం సాయంత్రం డివిజన్ కేంద్రంలోని ఎన్పిడిసిఎల్ సమావేశ వేదికపై విద్యుత్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు పంపిన సంక్రాంత్రి శుభాకాంక్షల కరపత్రాల పంపినీపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఘనపూర్ (డిఈ) బి.సారయ్య ఈసందర్భంగా డిఈ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ద్వారా గృహజ్యోతి వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు పంపించిన సంక్రాంత్రి పండుగ శుభాకాంక్షలతో కూడిన కరపత్రాల పంపినీ కార్యక్రమం స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో విద్యుత్ సిబ్బంది ద్వారా 70శాతం పూర్తి చేశామన్నారు శనివారం మిగతా పత్రాల పంపినీ పూర్తి చేస్తామని ఈసందర్భంగా వారు చెప్పారు.డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు రైతు పొలంబాటతో పాటు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈమధ్య ప్రజాబాట కార్యక్రమం చేప్పట్టి అంతర్జాతీయ స్థాయిలో మన టిజిఎన్పిడిసిఎల్ కంపెనీకి అవార్డులు రావడానికి మావంతు మా డివిజన్ సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి,ఏఏఓ రమేష్,ఏఈలు శ్వేత,శివ కుమార్,శంకర్, సురేష్,రణధీర్, సత్తయ్య,సిబ్బంది ఎడ్ల రాజేందర్,జావీద్,లకావత్ రామాచారి,జి.రాంబాబు,ఏ.మహేందర్ రెడ్డి,నీలం ఐలేష్, ఓ.యాదగిరి, ఆనంద్,లక్ష్మా రెడ్డి,పూజార, రమేష్,రాములు, పెద్దిరెడ్డి,పరకాల రంజిత్ కుమార్,కాలు రామ్,వాసం శ్రీధర్,కృష్ణం రాజు,సాంబరాజు, ప్రభాకర్,రామ కృష్ణ,రాము, ఉబ్బని వెంకటస్వామి,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు

మృతుడికి నివాళులర్పించిన

## గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 16(తరంగాలు): మండలం లోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పరమేష్ మరణించినా విషయం తెలుసుకుని వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం, 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు బొమ్మినేని మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బొమ్మినేని రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు టేకుమట్ల ఐలయ్య, ఎడ్ల నరసయ్య, పల్లపు సది తదితరులు పాల్గొన్నారు.

గాదె ఇన్నారెడ్డి తల్లి మరణం పట్ల

## సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 16,(తరంగాలు): మండలం లోని సాగరం గ్రామ వాస్తవ్యులు, మా ఇల్లు ఆశ్రమం వ్యవస్థాపకులు గాదె ఇన్నారెడ్డి తల్లి గాదె థెరిసమ్మ మరణం పట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే ఆమె పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఎస్ఐ మాలోత్ సురేష్





నర్సింహుల పేట, జనవరి 16 తరంగాలు

నర్సింహులపేట మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సింహుల పేట ఎస్సై మాలోత్ సురేష్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల వాట్సాప్ గ్రూపులలో "లింక్ షేర్ చేస్తే ఐదు వేల రూపాయలు వస్తాయి" అంటూ సందేశాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని తెలిపారు. ఇలాంటి లింకులు పూర్తిగా నకిలీవి కావడంతో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నమ్మకూడదని సూచించారు. ఈ ఫేక్ లింకులపై క్లిక్ చేయడం ద్వారా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వ్యక్తిగత సమాచారం వెళ్లే ప్రమాదం ఉందని, ఫోన్లు హ్యాక్ అయ్యే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు. ఈ లింకుల ద్వారా ఎలాంటి డబ్బులు రావని, మోసపూరితంగా ప్రజలను మభ్యపెట్టేందుకు సైబర్ నేరగాళ్లు ఈ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అందువల్ల ఇలాంటి సందేశాలను ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేయకుండా వెంటనే తొలగించాలని కోరారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి సైబర్ మోసాలకు గురి కాకుండా సహకరించాలని నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ తెలిపారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు

**ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 16 తరంగాలు : జనవరి 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు/ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హోల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్ద ని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేసారు. ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు (1)ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు రాజమండ్రి- దేవరపల్లి - జంగారెడ్డిగూడెం- అశ్వరా వుపేట- సత్తుపల్లి- భద్రాచలం- కొత్తగూడెం -మణుగూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) కల్లూరు, వైరా సోమవరం గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కోదుమూరు వద్ద హైవే దిగి అల్లిపురం మీదుగా బోనకల్ రోడ్డు చేరుకొని ధంసలపురం బ్రిడ్జి దగ్గర నుండి మరల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుంది. (2)హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలుహైదరాబాద్ నుండి భద్రాచలం- కొత్తగూడెం సత్తుపల్లి - అశ్వరావుపేట- -రాజమండ్రి వెళ్ళు వాహనాలు పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగి (కార్లు,చిన్న వాహనాలు మాత్రమే) ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, అల్లిపురం మీదుగా కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు చేరుకొని భద్రాచలం - రాజమండ్రి వైపు వెళ్ళవలసి ఉంటుంది. (3)సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలుసత్తుపల్లి -అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్లి వాహనాలు ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ మీదుగా లింగాల చేరుకొని డోర్నకల్- మహబూబాద్ మీదుగా వరంగల్ వెళ్ళవలసి ఉంటుంది.(4)ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు ఇల్లందు నుండి




ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు రఘునాధపాలెం ఆపిల్ సెంటర్ నుండి ఎస్సార్ గార్డెన్ వచ్చి గోపాలపురం- గొల్లగూడెం మీదుగా లకారం చేరుకొని ఖమ్మం పట్టణంలోకి వెళ్లవలసి ఉంటుంది.(5)వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలులివరంగల్ నుండి సత్తుపల్లి - రాజమండ్రి- కొత్తగూడెం మరియు ఖమ్మం పట్టణం లోకి వచ్చే (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ మీదుగా నాయుడుపేట చేరుకొని అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా చర్చి కాంపౌండ్ ముస్తఫానగర్- అల్లిపురం కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు కు వెళ్లవలసి ఉంటుంది

గుత్తి కోయలకు

## నూతన వస్త్రాలు,బియ్యం పంపిణీ




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 16 తరంగాలు :వైరా : షిలోహు స్తుతి ఆరాధన గాస్పల్ సొసైటీ వైరా (సోమవరం)వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ, మండలంలో అటవీ ప్రాంతంలో గల పాలకోయగూడెం గ్రామంలో 150 మంది గుత్తి కోయలకు నూతన వస్త్రాలు,చీరలు,షర్ట్స్, పిల్లలకు పంజాబీ డ్రస్సులు, టవల్స్,ఆట వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. గుత్తి కోయలు అటువైపు ప్రాంతంలో ఉంటారు. రెక్కాడితే డొక్కాడని బ్రతుకుల్లో షిలోహు స్తుతి ఆరాధన గాస్పల్ సొసైటీ వారు వారి బ్రతుకుల్లో వెలుగును నింపారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీదలను కటాక్షించువాడు ధన్యుడని బైబిల్లో వ్రాయబడిన రీతిగా, సమాజంలో ఎంతో మంది బీదలు ఉన్నారని ప్రతి ఒక్కరు అలాంటి వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు పత్రాలు దగ్ధం..

**మోదీ సర్కారు పై కార్మిక సంఘాల తీవ్ర అగ్రహం-కేంద్ర ప్రభుత్వ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, జీవో కాపీలను దగ్ధం**

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి.16, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మారావు జ్యోతిరావు పూలే సెంటర్లో కేంద్ర ప్రభుత్వ బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేసిన అనంతరం, రైతు సంఘం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తూ కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా జీవోలను తెచ్చిందని కార్మికులకు నష్టం చేయకూర్చే లేబర్ కోడులను రద్దు చేయాలని, 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల ను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని 12 గంటల పని దినాన్ని రద్దుచేసి 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని, రైతులకు నష్టం చేకూర్చే నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణను ఆపాలని, ఉపాధి హామీ చట్టంలో తెచ్చిన చట్టాల వల్ల రాష్ట్రాలకు నష్టం చేకూర్చే జిరాంజీ




స్కీమ్ను రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది.అదేవిధంగా లేబర్ కోడులకు వ్యతిరేకంగా సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో రేపు కేసముద్రం మండల కేంద్రంలో జరిగే జీబు జాతను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మరియు సోమవారపు ఎల్లయ్య మాలి జంపయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం మున్సిపల్

## ఎన్నికల కాంగ్రెస్ సన్నాహక సమావేశం



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.16, తరంగాలు:కేసముద్రం మున్సిపల్ ఎన్నికలలో నిమిత్తము భాగంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బంగా కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు హాజరై మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, 16వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మైనార్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వచ్చిన వార్తలను ఖండించినరడపాక డానిఎల్

జఫర్గడ్ డ్ ప్రతినిధి, జనవరి 16,(తరంగాలు): గత కొద్ది రోజులుగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై వస్తున్న నిరాధార కథనాల ను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఎదుటి వ్యక్తి పై బురదజల్లే ఈ సంప్రదాయం మంచిది కాదుఎవరైనా దురుద్దేశపూర్వకంగా ఇలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది మంచి పద్ధతి కాదు చూస్తూ ఊరుకోము కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి వ్యతిరేఖంగా సోషల్ మీడియా లో రాయాలని ఒక వేళ ప్రేరేపిస్తే ఆ వ్యక్తులది అతి పెద్ద తప్పుఅలా ప్రేరేపించినోడికిప్రేరేపిస్తే వేసినోడికి బుద్ధి లేదుతెలంగాణ రాజకీయాల్లో ఒక చరిష్మా ఉన్న నేత , ఒక పొలిటికల్ ఫిగర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఎన్ఎస్ యుఐ నుండి మొదలుకుని ఒక విద్యార్థి నేతగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, మంత్రి గా అంచెలంచెలుగా కష్టపడి ఎదిగిన నేత కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ది ఒక చరిత్ర ఎంతో కష్టపడి , వ్యయ ప్రయాసలకోర్చి అంచెలంచెలుగా ఎదిగిన నేత కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిఒక ఆడ, మగ మాట్లాడితే పెడర్థాలు తీస్తారా ఇదొక ప్రజా సమస్యనా రాష్ట్ర సమస్యనా పనిగట్టుకుని బురద జల్లుతున్నారు.సోషల్ మీడియా ఇలాంటి వార్తలు బదులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజా



సమస్యలను వెలికి తీయండిఎవడ్రా మీకు చెప్పింది ఇలాంటి వార్తలు రాయమని చేతిలో కలం ఉందని ఏది పడితే అది రాస్తారా?మీ అక్కతోనో, చెల్లి తోనో, అమ్మతోనో మాట్లాడితే ఇలానే రాస్తారా ఇదెక్కడి సాంప్రదాయంకష్టపడి ఎదిగిన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై బురద జల్లుతార్రా ఫూల్స్ చెత్తనా కొడుకుల్లారా అంటూ నిప్పులు చెరిగిన రడపక డానియల్బ్రేషన్ ఘనపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులులక్షలు, కోట్లు అప్పులు చేసి ప్రజలకు సర్వీస్ చేస్తున్న కోమటిరెడ్డినాలుగు అక్షరం ముక్కలు వస్తాయని చెత్త వార్తలు రాసి పర్సనాలిటీ డామేజ్ చేస్తారా?
కోమటి రెడ్డి పై వార్తలు రాయాలని చెప్పిన వాడికి బయటకు వచ్చి చెప్పే దమ్ముందామీరు వార్తలు రాసినంత మాత్రాన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యారెక్టర్ డామేజ్ అయితధా అన్నారు.

## నయా రూల్ గయా!

మర్రిగూడ, జనవరి 16 : మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, విచ్చలవిడిగా చేపడుతున్న మద్యం అమ్మకాలను నియంత్రించి మహిళలకు అండగా నిలిచేందుకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారఎమ్మెల్యే నిబంధనలు ఇవే..వైన్ షాప్స్నిర్వాహకులు ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలి. ఆయా మండలాలకు చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని.. ఇతర మండలాలకు చెందిన వ్యక్తులు టెండర్లు వేయడానికి అనుమతి లేదని ముందే స్పష్టం చేశారు. వైన్ షాప్లు తప్పనిసరిగా ఊరి బయట మాత్రమే ఏర్పాటు చేయాలని, వైన్స్ లకు అనుబంధంగా పర్మిట్ రూములు ఉండకూడదనే నిబంధన పెట్టారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే సహించేది లేదని, రూల్స్ ప్రకారం నడిపించకపోతే యజమానులు దుకాణాలు అప్పగించి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు బెల్ట్షాప్ల కట్టడికి చర్యలు..తాగుడుకు బానిసలై ఆరోగ్యంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేయించి బెల్టు షాపులను కట్టడి చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం సొంతంగా రూపొందించిన మద్యం పాలసీతో మద్యం దుకాణాదారుల ఆగడాలకు బ్రేకులు వేశారు. దీనిలో భాగంగానే నియోజకవర్గంలో మద్యం దుకాణదారులు సాయంత్రం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలని నిబంధనలను తీసుకువచ్చారు. దుకాణాలకు నష్టవస్తుందని కావున కొంత వెసులుబాటు కల్పించాలని దుకాణాల నిర్వహకులు ఎమ్మెల్యేను కోరగా మధ్యాహ్నం ఒంటి గంట నుండి ప్రారంభించుకోవచ్చని అనుమతులు ఇచ్చారు. ఎమ్మెల్యే రూల్స్ క్రాస్!. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్నం దుకాణదారులు మధ్యాహ్నం ఒంటిగంట నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నడిపించాలన్న ఎమ్మెల్యే రూల్స్ ను ఎక్సైజ్ అధికారులు, మద్యం వ్యాపారులు బేఖాతరు చేస్తూ ప్రభుత్వ మద్యం పాలసీని అమలు చేస్తున్నారు. వైన్సుతోపాటు సిట్టింగులను కూడా ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంచేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఎమ్మెల్యే నయా రూల్ గయా అయినట్లయింది.మునుగోడుకే ఒక రూలా?సంక్రాంతి పండుగ రోజు మండల కేంద్రంలో 11 గంటలకే వైన్స్ లు తెరుచుకున్నాయి.

# క్రీడల్లో గెలుపోవటంలో సహజమే గెలుపు కోసం నిరంతరం

**శమించండి కనుగుల జోగయ్య కన్యాకుమారి.**

క్రల్వకుర్తి.జనవరి16 తరంగాలు ప్రతినిధి. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కంటోన్ పల్లి గ్రామంలో నిర్వహించిన గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ మమతా లక్ష్మణస్వామి మొదటి బహుమతి రూ. 10 వేల 116 రూపాయలు, ఉప సర్పంచ్ శివకుమార్ రెండవ బహుమతి రూ.5 వేల 116 రూపాయలు అదేవిధంగా..బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి తన వ్యక్తిగతంగా క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 6 వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, తృతీయ బహుమతి రూ. 15 వందల రూపాయలు మరియు నాల్గవ బహుమతి 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమతా లక్ష్మణ స్వామి, ఉపసర్పంచ్ శివకుమార్, నాయకులు శ్రావణ్ కుమార్, మావిళ్ళ గణేష్, బాదేపల్లి గోపాల్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# ఏదులాపురం మున్సిపాలిటీ ఉద్యోగుల,టీచర్స్,ఫెన్షనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సమావేశం

### ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి-ఏదులాపురం అభివృద్ధి నా బాధ్యత
### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 16 తరంగాలు : ఏదిలాపురం మున్సిపాలిటీ ఉద్యోగుల టీచర్స్, పెన్షనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి సుమారుగా 50 వెం చర్ల లో ఉన్న ప్రధానమైన సమస్యలు రోడ్ల డ్రైనేజీ రక్షిత మంచి నీటి పథకం, కరెంటు స్తంభాలు వీటిని ఏర్పాటు





చేస్తానన్నారు. అదేవిధంగా మౌలిక వసతులైన రైతు బజార్లు, చిన్నపిల్లల పార్కులు, స్టేడియం, మినీ బస్టాండ్, వాకింగ్ ట్రాక్ లు , లైబ్రరీ, జిమ్ లను నెలకొల్పుతాను.అభివృద్ధి కొరకు సదస్సు ఉద్యోగస్తులు అందరూ కలిసి సదస్సు పెట్టుకోవడం అనేది అభినందనీయం. మీరు కోరుకునేవి చాల చిన్న విషయాలు. అన్ని వెంచర్ ల లో ఉద్యోగులు ఎక్కువ గా ఉన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించాలని ఏదులపురాన్ని మున్సిపాలిటీగా మార్చాను. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో లోపు మీరు కోరుకునే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అనంతరం సంఘ అధ్యక్షులు . వై.విజయ్ మాట్లాడుతూ ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సంఘ ప్రచార,ప్రధానకార్యదర్శి యర్రమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సదస్సును విజయవంతం చేసిన అన్ని రకాల ఉద్యోగస్తులకు, ఉద్యోగ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మల్లయ్య అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు శోభన్ నాయక్, ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, ధారావత్ రాములు, శంకర్, కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి శ్రీనివాసులు,కార్యదర్శులు దేవయ్య సాయిబాబా, రాణి నాగమణి , ఉపాధ్యక్షులు వీరన్న, మద్ది పుల్లయ్య, మధుకర్ రెడ్డి, గుంటి మల్లికార్జున్, కెసియా నాయక్, వెంగళరావు, అమ్మ , ఎస్.వెంకటేశ్వర్లు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలని కళాకారులుగా తీర్చి దిద్దడం హర్షనీయం..

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య..

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 16, తరంగాలు:కేసముద్రం పట్టణంలో మహిళలకు గత 37 సంవత్సరాలుగా ముగ్గుల పోటీ నిర్వహిస్తూ మహిళ లను కళాకారులు గా తీర్చిదిద్దడం హర్షనీయమ ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నటరాజ్ కళానికేతన్ కేసముద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవము కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జీవితంలో ఎన్ని వడు దోడుకులు ఎదురైనప్పటికీ నీతి నిజా యితీలను వదిలిపెట్టకుం డా జీవిస్తున్నానన్నారు. మీరు కూడా అలాగే సమస్యలకు భయపడకుం డా కష్టాన్ని నమ్ముకుని జీవించాలని అన్నారు. కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు మాట్లాడు తూ మహిళలలోని సృజనాత్మకతను



వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహదపడతా యని అన్నారు. మహబూబాబాద్ జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ మనం మార్కెట్లో వస్తువు కొనేటప్పుడు మోసపోకూడదన్నారు. ప్రతి డబ్బాపై ఉండే ఎమ్మార్పీ తదితర అంశాలు పరిశీలించాలన్నారు.అనంతరం ముఖ్య అతిధులు గుమ్మడి నరసయ్య,డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు, మైస శ్రీనివాసులు చేతుల మీదుగా ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారఈ కార్యక్రమంలో నటరాజ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాశీ నరసయ్య, ఉపాధ్యక్షులు నాగనబోయిన వెంకటేశ్వర్లు,కోశాధికారి కుర్న హరినాథ్,వేల్పుల రేవంత్, రేణిగుంట సుధాకర్, శీలం సత్యనారా యణ,జక్కుల కృష్ణమూర్తి, గొల్లపల్లి రాజేష్, మహమ్మద్ రఫీ, కందుకూరి రవీంద్ర చారి తదితరులు పాల్గొనగా సమన్వయకర్తగా నల్ల కిరణ్ కుమార్ వ్యవహరించారముగ్గుల పోటీ బహుమతి విజేతలు వీరే..పెద్ద బజార్: ప్రథమ బహుమతి నాగనబోయిన సృష్టి యాదవ్, ద్వితీయ బహుమతి కస్తూరి శివాని, తృతీయ బహుమతి భూక్య అనూష. మార్కెట్ బజార్: ప్రథమ బహుమతి శివరాత్రి శ్రీలక్ష్మి, ద్వితీయ బహుమతి రామగిరి భాగ్యలక్ష్మి, తృతీయ బహుమతి అర్వపల్లి జయక్రిష్టాపురం : ప్రథమ బహుమతి మామిడి శెట్టి సౌజన్య, ద్వితీయ బహుమతి వేల్పుల తేజశ్రీ, తృతీయ బహుమతి ఆగే రమ్య.లక్ష్మీ నగర్: ప్రథమ బహుమతి పిడుగు అఖిల, ద్వితీయ బహుమతి సింగంశెట్టి ప్రియాంక, తృతీయ బహుమతి రేణిగుంట్ల హరిణి గెలుపొందగా అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## మీకు ఉద్యోగం..
# మాకు భావోద్వేగం!

హైదరాబాద్, : మీకు ఉద్యోగం.. మాకు భావోద్వేగం.. ఉద్యోగాలు ఇవ్వడం మాకు బాధ్య త.. మీకు జీవితం. ప్రభుత్వ ఉద్యోగం అం టేనే జీతం తీసుకోవడం కాదు.. ఒక భావోద్వేగం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నా రు. అందరికీ విద్య అందుతోందని.. కానీ, నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల మీద ప్రజలకు ఎందుకు విశ్వాసం పెరిగిందని సీఎం ప్రశ్నించారు. ఉచితంగా విద్యను అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు రావడం లేదని, నాణ్యమైన విద్యను అందిస్తే.. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిస్తారు' అని సీఎం పేర్కొన్నారుగ్రూప్-3 కింద వివిధ శాఖలకు సంబంధించి 1,370 మం ది ఉద్యోగులకు నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శిల్పకళావేదికలో అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడు తూ విద్య ఒక్కటే పేదరికాన్ని పోగొడుతుందన్నారు. తల్లిదండ్రులు రూపాయి రూపాయి కూడబెట్టి ఎందుకు ప్రైవేట్‌లో చదివిస్తున్నారని, మనం నాణ్యమైన విద్యను అందిస్తే.. పేరెం ట్స్ ప్రైవేట్ స్కూల్స్‌కి ఎందుకు పంపుతారని అన్నారు. ఈ రోజు పంచి పెట్టడానికి పోడుభూములు, అసైన్డ్ భూములు లేవని.. ఉన్న ది ఒక్కటే.. నాణ్యమైన విద్యను అందించడమే' అని అన్నారరాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 16 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. అదే సమయంలో 11 వేల ప్రైవేట్ స్కూల్స్ ఉం టే.. అందులో 33 లక్షల విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. లక్షల మంది ఇంజి నీరింగ్ చేసి బయటకు వస్తున్నా.. అందరికీ ఎందుకు ఉద్యోగాలు రావడం లేదని ప్రశ్నించారు. జాబ్ మార్కెట్‌లో అవకాశాలు ఉన్నా స్కిల్స్ లేక అందుకోలేకపోతున్నామని, నైపుణ్యాభివృద్ధి కోసం యువత ప్రయత్నించా లని పిలుపునిచ్చారు.ఒకప్పుడు విద్యను మాత్రమే అందించగలమని అన్నారు. విద్య ఒక్కటే పేదరి కాన్ని పోగొడుతుందని, విద్యతోనే గౌరవమని తెలిపారు. కులం, డబ్బు, అధికారంతో గౌరవం రాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తామ ని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించాం 'గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇస్తే 5 లక్షల మంది దరఖాస్తు'గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇస్తే 5 లక్షల మంది అప్ల చేశారు.

# టేకోవర్ ఫస్ట్!

**ఆ తర్వాత మెట్రో రెండో దశపై కేంద్రం చర్యలు**
**కమిటీ వేయాలని కోరినా ఎందుకు స్పందించడం లేదు?**
**వెంటనే ఇద్దరి పేర్లను పంపి**
**సమావేశానికి ప్రయత్నించాలి**
**సీఎంకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ**

హైదరాబాద్, జనవరి 16 (విజయక్రాంతి): ముందుగా మెట్రో మొదటి దశను ఎల్‌అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రా శారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీ కరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారుమెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌అండ్‌టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏ ర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. లేఖ ద్వారా కిషన్‌రెడ్డి స్పంది స్తూ... 'తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుప రచ డంలో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిన విషయం తెలిసిందఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్‌అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరు ప్రకటించారు. నేను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మం త్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి మెట్రో రెండో దశ నిర్మాణం గురించి చర్చించాను. ముందుగా మెట్రో మొదటి దశను ఎల్‌అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసు కోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి కావాలని చెప్పా రు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది'అని చెప్పారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేం ద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణ యించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు.



కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. దీంతోపాటు వేగవంతంగా ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కా వాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

# నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.
### సీఎం పర్యటన ఏర్పాట్ల విషయంలో అధికారులతో సమీక్ష సమావేశం

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 16 తరంగాలు :

నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పర్యటనపై అధికారిక సమాచారం, మినెట్ టు మినెట్ షేడ్యూల్ వచ్చే లోపు అవసరమైన సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జనవరి 18న ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లి హెలిప్యాడ్ లో ల్యాండ్ అయి జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కూసుమంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ల ఆవిష్కరణ, అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు జరగాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ లో వినియోగించే వాహనాలను ముందస్తుగానే చెక్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలలో పూర్తి బందోబస్తు ఉండాలని, అవసరమైన అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.అబశ్రీశ్రీ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల, సర్దార్ పటేల్ స్టేడియం వద్ద హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లాలోని సీనియర్ వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న అతిథి గృహాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాణ్యమైన స్నాక్స్ అందజేయాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సర్టిఫై చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విధులు నిర్వహించే అధికారులకు ప్రత్యేకమైన ఐడి కార్డులు అందించాలని, మీడియాతో



సమన్వయం చేసుకుంటూ మంచి కవరేజ్ వచ్చే విధంగా చూడాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బ్రీఫ్ నోట్స్ శాఖల వారిగా అధికారులు తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు



తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 17, జనవరి 2026

# భారీ వర్షాలతో జిల్లాల్లో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి నివేదిక అందజేస్తాం

**హనుమకొండ,వరంగల్ జిల్లాల్లో వరద నష్టం పై క్షేత్రస్థాయిలో కేంద్ర అధికారుల బృందం పర్యటన**
**కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ గయా ప్రసాద్**
**శుక్రవారం ఉదయం ఎనిమిది మందితో కూడిన రెండు బృందాలు హనుమకొండ, వరంగల్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిశీలన**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రెండు జిల్లాలకు సంబంధించిన**
**జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో కేంద్ర బృందం సమీక్షా సమావేశం**

హనుమకొండ ప్రతినిధి, 16 జనవరి, తరంగాలు: హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో మొంథా తుపాన్ కారణంగా బారీ వర్షాలతో వివిధ పంటలు, ఆస్తి, చెరువులు కాలువలకు వాటిల్లిన నష్టాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించామని, వాటి వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి సమర్పించనున్నట్లు కేంద్ర అధికారుల బృందం కమిటీ నేతృత్వం వహించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ గయా ప్రసాద్ అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందం, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై నష్ట వివరాలు, నివేదికలను సమీక్షించింది; ఈ బృందాలు తుఫాను, వరదల వల్ల దెబ్బతిన్న పంటలు, ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, రైతులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు.



శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మొంథా తుపాను ప్రభావం కారణంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఏర్పడిన వివిధ పంటలు, ఆస్తి, ప్రాణ నష్టం పరిస్థితులపై సమీక్షా సమావేశం హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ (అంతర్ శాఖల కేంద్ర బృందం) సమీక్షించారు. ముందుగా హనుమకొండ వరంగల్ జిల్లాలతో పాటు గ్రేటర్ వరంగల్ నగరంలో భారీ వర్షాలతో వాటిల్లిన పంట, ఆస్తి నష్టాలతో పాటు సహాయక చర్యలు, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలతో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటన, మరమ్మతు పనులు పూర్తి చేసిన వివరాలను తెలుపుతూ ఐడిఓసి లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర బృందం వాటిని తిలకించారు. ఆయా ఫోటోలకు సంబంధించిన వివరాలను కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద కేంద్ర బృందానికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, వరద నష్టం పై అంచనా కోసం నియమించిన కేంద్ర అధికారుల బృందం కమిటీకి నేతృత్వం వహించిన గయ ప్రసాద్ మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పంటలు, ఆస్తి, ప్రాణ నష్టాలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర వివరాలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రెసెంటిషన్ ద్వారా వివరించారు.

పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో 378, 318 మిల్లి మీటర్ల వర్షం కురిసిందని, వరంగల్ పట్టణంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాల్లో 368, 271 మిల్లీమీటర్ల భారీ వర్షం కురిసిందన్నారు. 78 ప్రాంతాలు గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన 35 ప్రాంతాలు, జలామయమయ్యాయని, 8 పునరావాస కేంద్రాలకు 1170 బాధితులకు తలలించామని జరిగిందన్నారు. జిల్లాలో పంట నష్టం, ఇతర నష్టం మొత్తం కలిపి 181.54 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. తుఫాను వల్ల జిల్లాలో 7986.98 హెక్టార్లలో సుమారు రూ.13.04 కోట్ల అంచనా పంటకు నష్టం వాటిలిందన్నారు. రోడ్ల భవనాల శాఖకు చెందిన కోటి 32 లక్షల అంచనా విలువగల

104 కిలోమీటర్ల రోడ్డు, 32 కల్వర్టులు, బ్రిడ్జిలకు నష్టం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు చెందిన 29 రోడ్లు, 8 కిలోమీటర్ల రోడ్డు ఉపరితలం 16 కల్వర్టులు, రూ 16.25 కోట్ల విలువ గల బ్రిడ్జిలు ధ్వంసం అయ్యాయని అన్నారు. విద్యుత్ శాఖకు చెందిన రూ 3 కోట్ల 14 లక్షల దెబ్బతిన్న స్తంభాలు, కాండక్టర్లు, ట్రాన్స్ఫార్మర్స్ లకు నష్టం జరిగిందన్నారు. 9 మండలల్లోని దెబ్బతిన్న 32 పాఠశాలల విలువ రూ1.80 కోట్లు అని అన్నారు. నష్టం జరిగిన మధ్య, తరహా,చిన్ననీటి పారుదల వనరుల పునరుద్ధరణ కు రూ 21.58 కోట్లు అవసరమని అన్నారు. దెబ్బతిన్న కమ్యూనిటీ



సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులకు రూ 2కొట్ల 41 లక్షలు అవసరమని అన్నారు.

పాక్షికంగా దెబ్బతిన్న 111 గృహాల విలువ 4 లక్షల 86 వేలు అని అన్నారు. ఇద్దరు మృతి చెందగా సమర్పించనున్నట్లు రెండు పెద్ద పశువులు, 102 చిన్న పశు వులు, 200 కోళ్ళు మృతిచెందాయన్నారు. జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో 214 కిలోమీటర్ల రోడ్డు, 609 కల్వర్టులు, బ్రిడ్జిలు, 14 మంచినీటి వనరులు దెబ్బతిన్నదని, వాటి మరమ్మతులకు రూ.5 కోట్ల 16 లక్షలు అవసరమని అన్నారు. మత్స్య శాఖ కు సంబంధించి నష్టం జరిగిన 1297 బోట్స్, నెట్స్ లకు రూ 50 లక్షలు కావాలన్నారు. భారీ వర్షాల వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయారని, 102 గొర్రెలు, 200 లైఫ్ స్టాక్ నష్టం జరిగిందని, ఒక ఇల్లు పూర్తిగా 66 ఇండ్లు పాక్షికంగా నష్టం వాటిలిందన్నారు. 50 ఆర్ అండ్ బి రోడ్లు 10 కాజువేలు 13 పి ఆర్ రోడ్స్ ధ్వంసమయ్యాయని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నీట మునిగిన ఇండ్లు, విద్యాసంస్థల నుండి ప్రజలు విద్యార్థులను సురక్షితంగా పునరావాస కేంద్రాలు, ఇతర విద్యాసంస్థలకు తరలించినట్లు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం కురిసిందని దీంతో వరి పంటతోపాటు పత్తి, మొక్కజొన్న తదితర ప్రధాన పంటలు భారీ వర్షానికి దెబ్బతిన్నాయని తెలియజేశారు. వరదలతో ఒకరు మృతి చెందారని, పశు సంపద 10072 నష్టం జరిగిందని, వరి పంట 33,348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 650 ఎకరాల్లో పంట దెబ్బతిన్నాయని అన్నారు. పలుచోట్ల ఇండ్లకు నష్టం జరిగిందన్నారు. భారీ వర్షం కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీట మునిగిన ఇండ్లు, విద్యాసంస్థల నుండి ప్రజలు, విద్యార్థులను సురక్షితంగా పునరావాస కేంద్రాలు, ఇతర విద్యాసంస్థలకు తరలించినట్లు తెలియజేశారు. హనుమకొండ మండల పరిధిలో 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వరద ప్రభావిత ప్రాంతాలలో జరిగిన నష్టం పై సర్వే పూర్తి చేశామని, 41 కాలనీల్లో బాధితులను గుర్తించామని, ప్రతి బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 15వేల చొప్పున ఐదు కోట్ల 23 లక్షల 95 వేల రూపాయలను నేరుగా బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించామని వివరించారు. వరద ముంపునకు గురైన కాలనీలో నుండి ప్రజలను ఆరు పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలించి, నిత్యావసరాలుతో పాటు వైద్య సేవలను అందించామని, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టామని, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేశామని తెలియజేశారు. వరద ముంపు కాలనీల్లో ప్రజలను సురక్షితంగా ఆరు పునరావాస



కేంద్రాలకు తరలించి వసతులు కల్పించామని, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో ముంపు కాలనీల్లో ప్రాణా నష్టం జరగకుండా సహాయక చర్యలతో ప్రాణ నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టామని తెలియజేశారు. కాగా హనుమకొండ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలైన ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం, భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ, కొప్పూరు, జిడబ్ల్యూఎంసి పరిధిలోని గోపాల్ పూర్ ఊర చెరువు, అమరావతి నగర్ ప్రాంతాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ గయ ప్రసాద్ నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందంలో జాయింట్ సెక్రెటరీ గయా ప్రసాద్, ఎస్ఎస్. పింటో, వినీత, శశివర్ధన్ లతో కూడిన బృందం జిల్లాలో పర్యటించి క్షేత్రస్థాయిలో పంటలు, ఆస్తి, రోడ్ల నష్టం పరిశీలించి రైతులు స్థానికులతో మాట్లాడారని తెలియజేశారు. జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ వాజ్పాయ్ గ్రేటర్ వరంగల్ లో భారీ వర్షాలకు జరిగిన నష్టం వివరాలను తెలుపుతూ వరంగల్ నగరంలోని కిలా వరంగల్ వరంగల్ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదయినందువల్ల మూడు ప్రధాన చెరువుల నుండి వరద నీటితో పాటు సమీపంలో గల ఎలుగురు రంగంపేట చెరువు వరదనీరు చేరుకోవడం వల్ల వరంగల్ మహానగరంలోని 78 కాలనీలు నీట మునిగాయన్నారు 1560 మంది వరద బాధితులకు 45 కేంద్రాలకు సురక్షితంగా తరలించి వారికి నిత్యవసరలను అందించడం జరిగిందన్నారు నగరంలోని ఎనిమిది ట్రాఫిక్ జంక్షన్ లకు అంతరాయం కలిగిందన్నారు.

ముంపునకు గురైన కాలనీలో చేపట్టిన సహాయక చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అంశాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారుల బృందానికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, వరద నష్టం పై అంచనా కోసం నియమించిన కేంద్ర అధికారుల బృందం కమిటీకి నేతృత్వం వహించిన గయ ప్రసాద్ మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పంటలు, ఆస్తి, ప్రాణ నష్టాలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర వివరాలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం వ్యవసాయ, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో గయా ప్రసాద్, బృందం సభ్యులు మాట్లాడారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రవి, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత హనుమకొండ, వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు వై.వి. గణేష్, విజయలక్ష్మి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సుమ, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పశు సంవర్ధక, విద్య, హార్టికల్చర్, జిడబ్ల్యూ ఎంసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**కట్ర్యాల మలగోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 16,తరంగాలు : మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ రాయపురం రమ్య రాజు ఆహ్వానం మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ మలగోని మల్లికార్జున స్వామివారిని భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఆలయంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.లఆలయం వద్ద తొలుత ఒగ్గు కళాకారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లకు స్వామివారి శేష





వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మల్లన్న బోనాల జాతర కి విచ్చేసిన హిందూ బంధువులకు పండగ శుభాకాంక్షలు తెలియజేసి, మల్లన్న స్వామి ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుభిక్షంగా అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, జిల్లా నాయకులు కొండేటి సత్యం, కనుకుంట్ల రంజిత్, కుందూరు మహేందర్ రెడ్డి, జడ సతీష్, వంచనగిరి రాజ్ కుమార్, అడప రాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 16,తరంగాలు : మృతుని కుటుంబాన్ని ఐనవోలు దేవాలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన మండల మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్ తండ్రి బోల్లేపల్లె బిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి బోల్లేపల్లె బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




# 25 నుంచి ఐద్వా జాతీయ మహాసభలు




ముషీరాబాద్, జనవరి 16 : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ మహాసభలు ఈ నెల 25 నుంచి 28 వరకు నగరంలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షు లు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంపై జాతీయ మహాసభల ప్రచార బెలూన్ ను ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగే అఖిల భారత మహాసభలకు ఐద్వా జాతీయ నాయకులు బృందా కరత్, శ్రీమతి టీచర్, దావలె, పుణ్యవతి లు హాజరవుతారని తెలిపారు. మహిళా సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహాసభ సందర్భంగా నగరంలో తోరణాలతో అలంకరిస్తున్నట్లు వివరించారు. మహాసభకు మహిళలు, ప్రజలు సహకరించాలని కోరారు.ఈనెల 25న బస్‌భవన్ గ్రౌండ్లో బహిరంగసభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రజాసంఘాలనాయకులు అబ్బాస్, టీసాగర్, భూపాల్, శ్రీరామ్ నాయక్, వెంకట్‌రాములు, శోభన్, రవీందర్, రమేష్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్





వరంగల్ ప్రతినిధి, జనవరి 16,తరంగాలు : కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాహిత కార్యక్రమాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు జిల్లా అధ్యక్షుడు అయూబ్ నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారఅనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నందుకే ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారుప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గంతో పాటు గ్రేటర్ వరంగల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ చేరికల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, , కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు...

## వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటన

**హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లు, ఇండ్లను పరిశీలించిన బృందం ప్రతినిధులు**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 16,తరంగాలు: అక్టోబర్ నెలలో మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ముంపు, కోతకు గురైన రోడ్లు, కూలిన ఇండ్లను కేంద్ర అధికారుల బృందం హనుమకొండ జిల్లాలో శుక్రవారం పరిశీలించారు.జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలలో జరిగిన పంట నష్టం, రోడ్లు, విద్యుత్, ఇండ్ల నష్టం పై అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలోకేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ డైరెక్టర్ కె.పొన్నుస్వామి నేతృత్వంలో కేంద్ర బృందం పర్యటించింది. ముందుగా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామ ప్రధాన రహదారి వరద ధాటికి దెబ్బతిన్న రోడ్డును కేంద్ర అధికారుల బృందం, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను రైతులు, స్థానికులను కేంద్ర అధికారుల బృందం ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. రైతులు స్థానికులతో మాట్లాడి ఏయే పంటలకు ఎంత నష్టం వాటిల్లింది, ఎంత మేరకు రోడ్లు దెబ్బతిన్నాయనే వివరాలను సంబంధిత శాఖల అధికారులను, స్థానికులను అధికారుల బృందం అడిగి తెలుసుకున్నారు. వరద ధాటికి దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలకు సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం పరిశీలించింది. దేవునూరు నుండి ముప్పారం గ్రామం మధ్యలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి సమీపంలో పంట నష్టం జరిగిన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముప్పారం గ్రామంలో భారీ వర్షాల కారణంగా తోట కమలమ్మ కు చెందిన ఇల్లు కూలిపోగా ఆ ఇంటిని పరిశీలించి ఆ మహిళతో మాట్లాడారు. అక్కడనుండి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీలో వరదలకు దెబ్బతిన్న కాలువను పరిశీలించారు. కొప్పూరు లో వర్షాలకు కూలిన ఇంటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హనుమకొండ సమ్మయ్య నగర్, గోపాల్ పూర్ ఊర చెరువు కట్ట, వరద ముంపునకు గురైన అమరావతి నగర్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి కేంద్ర అధికారుల బృందం పరిశీలించారు. తుఫాను వల్ల వాటిల్లిన పంట నష్టం, ఆస్తి, ఇండ్లు, పశు సంపద కోల్పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, బాధితులు కేంద్ర బృంద ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమం లో కేంద్ర అధికారుల బృందం వెంట జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి అధికారులు గోపికృష్ణ, ఉదయ్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృషి


**వరంగల్‌లో ఆకాశవాణి క్వార్టర్స్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు**
**అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ**
**వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిర్విరామంగా కృషి చేసి సాధించిన ఎంపీ డా. కడియం కావ్య**
**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పెన్షనర్లకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి**
**వెల్‌నెస్ సెంటర్ సేవలను కొనసాగించేందుకు త్వరితగతిన**
**పనులు చేపట్టాలని సిజిహెచ్‌ఎస్ డైరెక్టర్‌కు సూచించిన ఎంపీ డా. కడియం కావ్య**
**తన ఎంపీ నిధులతో సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను**
**కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతానని వెల్లడించిన : వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**




వరంగల్ ప్రతినిధి, జనవరి 16,తరంగాలు : వరంగల్ నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఏడాదిన్నర కాల నిరంతర కృషికి కీలక విజయం లభించింది. మొదట వరంగల్ జిల్లాలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు నాలుగు అనువైన ప్రభుత్వ కార్యాలయాలను అధికారులతో కలిసి ఎంపీ స్వయంగా పరిశీలించారు. వాటిలో వరంగల్‌లోని ఆకాశవాణి పరిధిలోని సిబ్బంది క్వార్టర్స్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.సుదీర్ఘకాలంగా అమలుకు నోచుకోని వరంగల్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం పార్లమెంట్ సమావేశాల్లోనూ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారులతోనూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేసిన నిరంతర సంప్రదింపులు, కృషి ఫలితంగా వెల్‌నెస్ సెంటర్ మంజూరైంది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 22 కేంద్రాలకు వెల్‌నెస్ సెంటర్‌లకు మంజూరు లభించగా, వరంగల్ జిల్లాకు మాత్రమే పూర్తి అనుమతులు లభించాయని ఎంపీ స్పష్టం చేశారు. వెల్‌నెస్ సెంటర్‌ను తన ఎంపీ నిధుల ద్వారా కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేసారు. వరంగల్ పరిధిలో ఉన్న 54 ప్రధాన పట్టణాల్లో నివసిస్తున్న 15 వేల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఆరోగ్య సేవల సదుపాయాలు అందించడంలో ఈ వెల్‌నెస్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు లభించడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు వైద్య--ఆరోగ్య సంబంధిత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు. తన విన్నపాల పట్ల సానుకూలంగా స్పందించి వెల్‌నెస్ సెంటర్ మంజూరు చేసిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్‌కు మంజూరైన వెల్‌నెస్ సెంటర్‌లో వెంటనే పనులు ప్రారంభించాలని సిజిహెచ్ఎస్ డైరెక్టర్ రోహిణి ని ఎంపీ కోరారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య ఎంపీ డాక్టర్ కడియం కావ్య చొరవతో పరిష్కారమై వెల్‌నెస్ సెంటర్ మంజూరు కావడంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్లు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు వెల్‌నెస్ సెంటర్ సేవల కోసం హైదరాబాద్ లేదా ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై వరంగల్‌లోనే వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా మెట్ల పూజ, జ్యోతి దర్శనం

వర్ధన్నపేట ప్రతినిధి,జనవరి 16,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఆకేరు వాగు ఒడ్డున గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా మెట్ల పూజ, జ్యోతి దర్శనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మకర విలక్కు

పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా కేంద్ర ఖాదీ పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి మెట్ల పూజ జ్యోతి దర్శనం నిర్వహించినట్లు తెలిపారు. శబరిమల యాత్రకు వెళ్లలేని భక్తులు ఇక్కడే స్వామివారిని దర్శించుకుని




పునీతులవుతున్నారని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో 18 మెట్లపై దీపాలు వెలిగించి, మంగళ హారతులు ఇచ్చి స్వామివారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, గురుస్వాములు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జాతీయ విపత్తు నివారణ కమిటీ బృందం

వరంగల్ ప్రతినిధి, జనవరి 16,తరంగాలు : ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారిని జాతీయ విపత్తు నివారణ కమిటీ బృందం అధ్యక్షులు గయా ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ



మరియు వారి బృందం డా. పొన్ను స్వామి, బైరి శ్రీనివాసు, ఎస్.ఎస్. పింటో, వనీత, నిశాంత్ మిశ్రా రాహుల్ శశివర్ధన్ తదితరులు దేవాలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈ.ఓ రామల సునీత, ధర్మకర్త తొనుపునూరి వీరన్నలు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో




హనుమకొండ ఆర్.డి.ఓ మరియు తహశీల్దార్ తదితరులున్నారు.అనంతరం భూపాలపల్లి ఏ.సి.పి సంపత్ రావు తదితరులు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం కూడా కావటంతో వేల సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి విచ్చేశారు.

# 30న జల వివాదాల కమిటీ తొలి సమావేశం

## తెలంగాణ, ఏపీ మధ్య సాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం- గోదావరి-కృష్ణా జలాల పంపకాలు, ప్రాజెక్టులు, సాగునీటి అవసరాలే ప్రధాన ఎజెండా

హైదరాబాద్, జనవరి 16 (విజయక్రాంతి) : తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త జల వివాదాల కమిటీ తొలి సమావేశం ఈ నెల 30న న్యూఢిల్లీలో జరగనుంది. ఇరు రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ఈ కీలక భేటీలో పాల్గొననున్నారు. గోదావరి-- కృష్ణా నీటి పంపకాలు, ప్రాజెక్టుల నిర్వహణ, వినియోగ హక్కులు, ప్రస్తుత వివాదాస్పద అంశాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించనున్నారపరస్పర ఆరోపణలతో ఉద్రిక్తంగా మారిన పరిస్థితులను చల్లబరచి, సమన్వయంతో ముందుకు వెళ్లే దిశగా కార్యాచరణ రూపొందించడమే కమిటీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్వహణ, నీటి కేటాయింపులు, వరద నిర్వహణ, సాగునీటి అవసరాలు వంటి అంశాలు అజెండాలో ప్రధానంగా ఉండే అవకాశం ఉంది. తొలి సమావేశంలోనే వివాదాల పరిష్కారానికి ప్రాథమిక మార్గదర్శకాలు ఖరారు చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని దఫాలు చర్చలు నిర్వహించి, ఇరు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలిక పరిష్కారాన్ని సాధించేందుకు కేంద్రం కృషి చేయనుం15 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈనెల 2న కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

15 మంది అధికారులతో కూడిన ప్రత్యేక నిపుణుల కమిటీని వేసింది. ఈ కమిటీ కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు కాగా.. దీనికి సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షత వహించనున్నారు. కేంద్ర జల సంఘం చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వం వహించే ఈ కమిటీలో తెలంగాణ నుంచి నీటి పారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ ఆదిత్యానాథ్ దాస్‌తోపాటు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్, ఏపీ నుంచి ఆ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ప్రభుత్వ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నర్సింహామూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం సీఈలను మెంబర్లుగా నియమించింది.అంతేకాకుండా.. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బిశ్వాస్, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) చైర్మన్ బీపీ పాండే, నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఎన్డబ్ల్యూడీఏ) సీఈ దాస్, సీడబ్ల్యూసీ ప్రాజెక్టు అప్రయిజల్ ఆర్గనైజేషన్(పీఏవో) సీఈ పైథాంకర్‌ను కేంద్రం నుంచి సభ్యులుగా ఈ కమిటీలో చోటు కల్పించారు. ఈ క్రమంలో కమిటీ నేతృత్వంలో ఈనెల 30న కీలక భేటీ జరగనుంది. కమిటీ సభ్య కార్యదర్శిగా కేంద్ర జల కమిషన్ ప్రాజెక్ట్ అప్రైజల్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజినీర్ రాకేశ్ కుమార్ వ్యవహరించనున్నారు.



# జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

## తెలంగాణ ఏర్పాటులో ఆయనదే కీలక పాత్ర - రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నిష్కళంక నేత - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ జనవరి 16,తరంగాలు :తెలంగాణ సాకారంలో కీలక పాత్ర పోషించిన గొప్ప యోధుడు, రాజకీయ విలువలకు నిలువుటద్దం వంటి నేత దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పీవీ మార్గ్ నెక్లెస్ రోడ్‌లో ఉన్న జైపా ల్ రెడ్డి స్మారక కేంద్రం స్ఫూర్తి స్థల్ వద్ద ఆయన 84వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రె డ్డి జైపాల్ రెడ్డి సమాధి వద్ద పుష్పాంజలి ఘ టించి, ఘన నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆ యనొక విలువల శిఖరమని అభివర్ణించారుఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయా ల్లో తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎక్కడా అవినీతి మచ్చలేకుండా నిష్కళంక నేతగా జీవిం చారని ప్రశంసించారు. ముఖ్యంగా తెలంగా ణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ఢిల్లీ స్థాయిలో ఆయన పోషించిన నిర్మాణాత్మక పాత్రను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులు, జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు.



## మద్దతు ధరకే కందుల కొనుగోళ్లు

### తక్కువ ధరకు మధ్యవర్తులకు విక్రయించొద్దు రైతులకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి



హైదరాబాద్, జనవరి 16,తరంగాలు : వానాకాలంసీజన్‌లో కందుల పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగ్వేరరావు తెలిపారు. రైతులకు లాభదాయక ధర కల్పించడం, మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల వల్ల నష్టాలు నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని మంత్రి శుక్రవారంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగైందని, సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని మంత్రి తెలిపారుకందులకు క్వింటాలుకు రూ. 8 వేల కనీస మద్దతు ధర నిర్ణయించగా, ప్రస్తుతం మార్కెట్ ధరలు రూ. 7,200 వరకు మాత్రమే ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వానాకాలం 2025 – 26కు గాను 1,71,310 మెట్రిక్ టన్నుల కందుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు. కందుల కొనుగోళ్లు 27 డిసెంబర్ 2025 నుంచి ప్రారంభమై 26 మార్చి 2026 వరకు కొనసాగుతాయని, రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించగా, ఇప్పటివరకు 13 కేంద్రాలు ప్రారంభించామన్నారు. రైతులు మధ్యవర్తులకు తక్కువ ధరకు అమ్మకుండా, సమీపంలోని టీజీ మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకురావాలని కోరారు.

## రాజేష్ లాకప్ డెత్ కేసులో పోలీసులే దోషులు




హైదరాబాద్, జనవరి 16,తరంగాలు :కోదాడలోని కర్ల రాజేష్ లాకప్‌డెత్ విషయంలో హెూంగార్డు నుంచి ఎస్పీ వరకు నిందితులుగా ఉన్నారని, వాటన్నింటికి తాము ఆధారాలతో సహా రుజువు చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఆరోపించారు. పోలీస్ యంత్రాంగమంతా నిందితులైన పోలీసులను కాపాడుతోందన్నారు. శుక్రవారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ విషయంలో చిలుకూరు ఎస్సు సురేష్ రెడ్డిపై ఏ 1. కోదాడ సీఐ ప్రతాప్ లింగంపై ఏ2గా అక్రమ నిర్బంధం, చిత్రహింసలకు గురిచేయడమనే అంశంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని కృష్ణమాదిగ తెలిపారు.రాజేష్ లాకప్‌డెత్‌కు సంబంధించిన ఆధారాలు కనుమరుగు చేసే ప్రయత్నం చేసిన కోదాడ డీఎస్పీ, శ్రీధర్ రెడ్డి ని ఏ3 గా, సూర్యాపేట ఎస్పీ నరసింహని ఏ4 గా చేర్చి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు.. నత్తనడకకు నకళ్లు

## పురోగతిలో ఉన్నవి 53 శాతమే..-లక్ష్యానికి దూరంగా పలు జిల్లాలు

, హైదరాబాద్,జనవరి 16,తరంగాలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ సగానికిపైగా జిల్లాల్లో నత్తనడకన సాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో మంజూరైన ఇళ్లలో 53.77% మాత్రమే పురోగతిలో ఉన్నాయి. రెండో విడతలో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మళ్లీ నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే ఏడాదికి ఇచ్చే వాటిపై సైతం హౌసింగ్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది. కానీ ఇదే సమయంలో ఈ ఏడాది పూర్తి కావాల్సిన ఇళ్ల నిర్మాణ పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌ని మినహాయించి ప్రభుత్వం రాష్ట్రంలో 2025-26లో 3,69,014 ఇళ్లను కేటాయించగా, అధికారులు ఇప్పటికే 3,49,295 మంజూరు చేశారు. 2,49,554 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయింది. పునాది దశలో 76,284, గోడల దశలో 41,232, శ్లాబ్ దశలో 78,081, చివరి దశలో 2,809 ఇళ్లు ఉన్నాయి. మంజూరైన వాటిలో 1,98,406 ఇళ్ల పనులు మాత్రమే సాగుతున్నాయి. మరో 1,50,889 ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేదు. మేడ్చల్ మల్కాజిగిరి(24.86%), సూర్యాపేట(36.74%), రాజన్న సిరిసిల్ల(36.87%), పెద్దపల్లి(39.65%) జిల్లాలు నిర్మాణ పనుల్లో వెనుకంజలో ఉన్నాయి. జనగామ (76.39%), యాదాద్రి భువనగిరి(74.40%), ఖమ్మం(73.67%),



ములుగు(73.55) జిల్లాలు పనుల పురోగతిలో మొదటి స్థానాల్లో నిలిచాయి. సంగారెడ్డి, వరం గల్, వికారాబాద్, నాగర్‌కర్నూల్, హనుమకొండ, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జోగులాంబ గద్వాల, నిజామాబాద్ జిల్లాల్లో పనులు 50 శాతం కూడా దాటలేదుఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ కార్పొరేషన్ నుంచి లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.4,006.06 కోట్లను విడుదల చేసినట్లు కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ తెలిపారు. గోడల స్థాయిలో 1,038.08కోట్లు, శ్లాబ్ స్థాయిలో 993.82 కోట్లను లబ్ధిదారుల ఖాతాలో అధికారులు జమ చేశారు. నిధులు విడుదల చేస్తున్నప్పటికీ చాలామంది ఇళ్లను నిర్మించుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. వాగులు, నదుల్లో నీరు ఉండడంతో ప్రస్తుతం ఇసుక కొరత ఏర్పడింది. ప్రైవేటుగా కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com